


జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం, ప్రజల కోసం

## మహబూబ్‌నగర్

నాగర్‌కర్నూల్ వనపర్తి
జోగులాంబ నారాయణపేట

శుక్రవారం 12 సెప్టెంబర్ 2025 | పేజీలు : 10


## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వేగంగా పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్



**గద్వాల సెప్టెంబర్ 11(ప్రజా జ్యోతి ప్రతినిధి):**

జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వేగంగా జరిగేలా క్షేత్రస్థాయి లో పర్యవేక్షణ చేయాలని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ అధికారులను ఆదేశించారు.గురువారం ఐడీఓసీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు ఇందిరమ్మ ఇండ్లు పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు.అన్ని మండలాల, మున్సిపాలిటీల వారీగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పురోగతి పై వివరాలు అడిగి తెలుసుకుని,తగిన సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,ఇల్లు మంజూరు అయిన ప్రతి ఒక్కరు నిర్మాణపు పనులను పూర్తి చేసుకునేలా సంబంధిత అధికారులు అన్ని సహాయ సహకారాలను అందించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఏవైనా సమస్యలు ఎదురైతే - మిగతా4లో

## జిల్లాలో భారీ వర్షాల కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### జిల్లా ఎస్పీ శ్రీమతి డి.జానకి



**మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) సెప్టెంబర్ 11.**

వాతావరణ శాఖ హెచ్చరిక మేరకు వచ్చే మూడు రోజులు మహబూబ్‌నగర్ జిల్లా వ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఈ క్రమంలో ప్రజలు పోలీస్ లు సంబంధిత అధికారులు మరింత అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ డి. జానకి గురువారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం ఆమె మాట్లాడుతూ చెరువులు కుంటలు వాగులు వంకలు నిండుకుండలా ఉన్నందున గ్రామాల ప్రజలు రైతులు జాగ్రత్తగా ఉండాలి. అవసరం అయితే తప్ప ప్రయాణాలు వాయిదా వేసుకోవాలి అన్నారు.విద్యుత్ స్థంభాలు పరికరాలు ముట్టుకోవద్దు. ఏ సమస్య ఉన్నా సంబంధిత విద్యుత్ శాఖ అధికారులకు - మిగతా4లో

## యూరియా కోసం రైతుల కష్టాలు





**సెప్టెంబర్-11-ధన్వాడ (ప్రజా జ్యోతి )**

ధన్వాడ మండల పరిధిలో ని సింగల్ విండో కార్యాలయం దగ్గర రైతులు యూరియా కోసం పడిగాపులు కాస్తున్నారు ఉదయం 5 గంటలకు టిఫిన్ బాక్స్ తీసుకొని వచ్చి సాయంత్రం 6గంటల వరకు కివ్ లైన్ లో ఉంటున్నారు కానీ యూరియా దొరకడం లేదు రెండు మూడు రోజులకు ఒక లోడ్ రావడం తో రైతులకు అందడం లేదు వరి పొలానికి సరైన సమయం లో యూరియా వేయడం వలన పొలం దృడం గా ఆరోగ్యం గా ఉంటుంది లేట్ గా వేయడం వలన పెద్ద ఉపయోగం ఉండదు కావున ప్రభుత్వం రైతుల కు అండగా నిలిచి యూరియా అందరికి అందుబాటులో ఉండేటట్లు చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు






## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో గ్రౌండింగ్ చేయించే ప్రక్రియను వేగవంతం చేయాలి

### సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా ఫ్రైడే ఫ్రైడే కార్యక్రమాలు నిర్వహించాలి

### సంక్షేమ గురుకుల విద్యాసంస్థలను ఆకస్మికంగా తనిఖీలు చేయాలి

### ఎంపీడీవోలతో వెబ్ ఎక్స్ సమావేశంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 11 (ప్రజా జ్యోతి)**

ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి ఇంకా నిర్మాణాలు మొదలు పెట్టని లబ్ధిదారులతో గ్రౌండింగ్ చేయించే ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. గురువారం కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో సీజనల్ వ్యాధులు, ఇందిరమ్మ ఇండ్లు సహా తదితరాంశాలపై కలెక్టర్ అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య తో కలిసి ఎంపీడీవోలతో వెబ్ ఎక్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లకు - మిగతా3లో

# సర్కారు వైద్యంపై ప్రజల్లో విశ్వాసం కల్పించాలి





## జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

## మద్దూరు సీ హెచ్ సీ పరిశీలన

**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి సెప్టెంబర్11:** నారాయణపేట జిల్లాలో సర్కారు దవాఖానాల్లో అందించే వైద్య సేవలపై ప్రజల్లో విశ్వాసం కల్పించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు.అన్ని వసతి సౌకర్యాలతో పాటు, వైద్యులు అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందించినప్పుడే ప్రభుత్వ లక్ష్యం నెరవేరినట్లు అవుతుందన్నారు.కోస్గి పట్టణంలోని ప్రభుత్వ కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రాన్ని గురువారం కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆస్పత్రిలోని క్యాజువాలిటీ, రక్త పరీక్షల గది, మెయిల్, ఫిమేల్, చిన్నపిల్లల వార్డులతో పాటు రక్త పరీక్షల గది, ఎక్స్ రే, ల్యాబ్ గదులను ఆమె పరిశీలించారు. ఆస్పత్రికి వచ్చిన రోగులతో మాట్లాడి వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ఎవరెవరు ఏ రుగ్మతతో వచ్చారని వాకబు చేశారు. అనంతరం ఆస్పత్రిలోని వైద్య బృందంతో ఆస్పత్రి ప్రగతి, పనితీరు పై సమీక్ష జరిపారు. ఆస్పత్రికి సంబంధించిన ప్రగతి నివేదికను, పలు రిజిస్టర్లను పరిశీలించారు. ఆస్పత్రి క్యాడర్ స్ట్రెంత్, ఖాళీల వివరాలను అడిగి తెలుసుకున్నారు. గతేడాది ఆస్పత్రిలో జరిగిన ప్రసవాలు, ఇప్పటి వరకు జరిగిన ప్రసవాల వివరాలను చూశారు. మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ, చికెన్ గున్యా తదితర వ్యాధుల నమోదు, అడ్మిషన్, డిశ్చార్జి వివరాలతో పాటు సాధారణ ప్రసవాలు, సిజరిన్ లు ఎన్ని జరిగాయని రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఆస్పత్రి ప్రారంభమైన నాటి నుంచి ఇప్పటి వరకు అందించిన వైద్య సేవల పూర్తి వివరాలు, ఆస్పత్రికి అవసరమైన సదుపాయాలు సౌకర్యాలు ఏమేమి అవసరమో ఒక నివేదిక తయారు చేసి ఇవ్వాలని డిసిహెచ్ఎస్ డాక్టర్ మల్లికార్జున్ ను ఆదేశించారు.

**మద్దూరు సీ హెచ్ సీ పరిశీలన**

మద్దూరు కమిటీ ఆరోగ్య కేంద్రంలో ఎక్స్ రే సేవలను వీలైనంత త్వరగా ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. గురువారం మద్దూరు సీ హెచ్ సీ ను ఆమె తనిఖీ చేసి, ఔట్ పేషెంట్, ఇన్ పేషెంట్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. చిన్న పిల్లల వార్డు, జనరల్ వార్డ్ ను పరిశీలించారు.ఆస్పత్రి కి వచ్చిన రోగులతో మాట్లాడి వైద్య సేవలు ఎలా అందుతున్నాయని ఆరా తీశారు.కాడ నుంచి మంజూరైన రూ.25 లక్షల నిధులతో చేపట్టే ఆస్పత్రి ప్రహరీ గోడ నిర్మాణ పనులు ఎంతవరకు వచ్చాయని ఆర్ ఎం ఓ పావని ని అడిగారు.అలాగే ఆస్పత్రికి మంజూరైన రూ.30 లక్షల జనరేటర్ వినియోగం గురించి వాకబు చేశారు. ఇంకా ఆస్పత్రికి అవసరమైన రిక్వైర్మెంట్ లు ఏమైనా ఉన్నాయా అని ప్రశ్నించారు. కాంపౌండ్ వాల్ పనులు ఇంకా ప్రారంభం కాలేదని, త్వరలోనే జనరేటర్ వినియోగంలోకి తీసుకువస్తామని పావని తెలిపారు. ఆస్పత్రికి సంబంధించి అండర్ గ్రౌండ్ వైరింగ్ సిస్టం అవసరమని పావని కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, ప్రతిపాదనలు పంపించి కాడ నిధుల నుంచి పనులు చేయించాలని సూచించారు.అవసరమైన మందులు ముఖ్యంగా పాము కాటు మందులు (యాంటీ వీనం) అందుబాటులో ఉంచుకోవాలని కలెక్టర్ సూచించారు. ఇంకా ఏవైనా రిక్వైర్మెంట్స్ ఉంటే ప్రతిపాదన సిద్ధం చేసి పూర్తి నివేదికను తయారు చేసుకోవాలని సూచించారు.

## అక్రమంగా మొరం తరలిస్తున్న రెండు టిప్పర్లు,ఒక ఇసుక ట్రాక్టర్ పట్టివేత: కోస్గి ఎస్సై బాలరాజు





**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి సెప్టెంబర్11:** కోస్గి పోలీస్ స్టేషన్ పరిధిలో అర్ధరాత్రి అక్రమంగా మొరం తరలిస్తున్న రెండు టిప్పర్లు, ఇసుక తరలిస్తున్న ఒక ట్రాక్టర్ ను టాస్క్ ఫోర్స్, కోస్గి పోలీసులు సంయుక్తంగా దాడులు నిర్వహించి కోస్గి శివారులో పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించి టిప్పర్ డ్రైవర్ లు 1)టి.వంశి,2) శ్రావణ్ మరియు ట్రాక్టర్ డ్రైవర్ మధు రెడ్డి ల కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై బాలరాజు తెలిపారు.కోస్గి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎవరైనా పర్మిషన్ లేకుండా అక్రమంగా ఇసుక తరలించిన, మొరం తరలించిన అట్టి వ్యక్తులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎసై తెలిపారు.

# ప్రభుత్వ ఆస్తిని ధ్వంసం చేస్తే ఎవరూ పట్టించుకోరా?

## వనపర్తి పాలిటెక్నిక్ కళాశాలకు గొప్ప చరిత్ర ఉంది

## ధ్వంసం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

## డాక్టర్ రాచాల యుగంధర్ గౌడ్

**వనపర్తి టౌన్, సెప్టెంబర్ 11 (ప్రజా జ్యోతి):** వనపర్తి గురించి చెప్పగానే ముందుగా గుర్తుకువచ్చేది పాలిటెక్నిక్ కళాశాల అని దేశ మొట్టమొదటి ప్రధానమంత్రి పండిత్ జవహర్ లాల్ నెహ్రూ ప్రారంభించినటువంటి గొప్ప చరిత్ర పాలిటెక్నిక్ కళాశాలకు ఉందని అలాంటి పాలిటెక్నిక్ కళాశాల ముందు కళాశాలకు చెందిన బారికేడ్లను ధ్వంసం చేస్తే పట్టించుకునేవారే లేరా ఎక్కడపోతుంది సమాజమని బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ డాక్టర్ రాచాల యుగంధర్ గౌడ్ ప్రశ్నించారు. గురువారం వనపర్తి పాలిటెక్నిక్ కళాశాల ముందు ధ్వంసమైన ప్రభుత్వ ఆస్తిని పరిశీలించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. వినాయక చవితికి ముందు పోలీసులు తమ పర్మిషన్ తీసుకొని విగ్రహాలు ఏర్పాటు చేసుకోవాలని అనేక వేదికల ద్వారా చెప్పారన్నారు. పాలిటెక్నిక్ కళాశాల ముందు వినాయకుడిని ఏర్పాటు చేశారు. కాని పెద్ద వాహనాలు వస్తే లోపలికి వెళ్లకుండా కళాశాల యాజమాన్యం



బారికేడ్ల మాదిరిగా చిన్న చిన్న రాడ్లను ఏర్పాటు చేశారని, వినాయకుడిని ఏర్పాటు చేసిన తర్వాత నిర్వాహకులు అక్కడున్న ఆ రాడ్లను ధ్వంసం చేశారన్నారు. వారికి వినాయకుడిని ఏర్పాటు చేయడానికి పోలీసులు కాని, మున్సిపల్ శాఖ కాని పర్మిషన్ ఇచ్చిందా? ఈరోజు ప్రభుత్వ ఆస్తిని ధ్వంసం చేస్తే ప్రభుత్వం యంత్రాంగం, పోలీసుశాఖ, మున్సిపల్ శాఖలు చూస్తూ ఎలా ఉన్నాయి? బాధ్యులపై చర్యలు ఎందుకు తీసుకోలేదు? గతంలో ఓ రైతు గురించి పెబ్బేరులో పోరాటం చేయడానికి వెళ్తే మీ పోలీసులు నాపై కేసు నమోదు చేశారు. మరీ ఇక్కడ ప్రభుత్వ ఆస్తిని ధ్వంసం చేస్తే మీరేంచేస్తున్నారు? ప్రజాస్వామ్యం ఎటుపోతుందని ఆందోళన



వ్యక్తం చేశారు. కళాశాల ముందు చెత్త వేయరాదు అని పెద్ద బోర్డు పెట్టారు. ఇక్కడ ప్రభుత్వ ఆస్తి ధ్వంసం అయితే మున్సిపల్ అధికారులు ఎక్కడున్నారు? కమిషనర్ ఏం చేస్తున్నట్లు? ధ్వంసం చేసిన దొంగలకు వత్తాసు పలుకుతున్నరా? వెంటనే దీని కారకులపై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలి. తక్షణమే అక్కడ బారికేడ్లను ఏర్పాటు చేయాలని బీసీ పొలిటికల్ జేఏసీ తరపున డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా ఎస్పీని కలిసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఎసి పట్టణ అధ్యక్షుడు దేవర శివ, రాష్ట్ర కార్యదర్శి వివి గౌడ్, జిల్లా కార్యదర్శి బత్తుల జితేందర్, శ్రీరంగపూర్ మండల అధ్యక్షుడు ధర్మేంద్ర సాగర్, ప్రధాన కార్యదర్శి అస్కని రమేష్,నాగరాజు, నరేందర్ సాగర్, యశ్వంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల విద్యాసంస్థలకు నాణ్యమైన సన్న బియ్యం సరఫరా

**అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యా నాయక్**

**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 11 (ప్రజా జ్యోతి):** జిల్లాలోని అన్ని ప్రభుత్వ సంక్షేమ గురుకుల విద్యాసంస్థలకు నాణ్యమైన సన్న బియ్యం మాత్రమే సరఫరా అయ్యేలా చూడాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యా నాయక్ ఆదేశించారు. గురువారం అదనపు కలెక్టర్ తన ఛాంబర్ లో జిల్లా పౌరసరఫరాల సంస్థ డిఎం జగన్ తో కలిసి అన్ని సంక్షేమ గురుకుల విద్యాసంస్థల డీసీవోలతో సమావేశం నిర్వహించారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ప్రభుత్వ సంక్షేమ గురుకుల విద్యాసంస్థలకు నాణ్యమైన సన్న బియ్యం మాత్రమే సరఫరా అయ్యేలా చూడాలని ఆదేశించారు. నాణ్యతలేని బియ్యం వస్తే వాటిని వెంటనే వెనక్కి పంపించేయాలని సంక్షేమ గురుకులాల అధికారులకు సూచించారు. ఈ విషయంపై ఆయా వసతి గృహాల ఇన్చార్జిలకు గట్టిగా సూచించాలని తెలియజేశారు. బియ్యం విషయంలో ఏమైనా సమస్యలు ఉంటే గురుకులాల ఇన్చార్జులు, డీసీవో లు వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని



సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ నాణ్యతలేని బియ్యాన్ని విద్యార్థులకు పెట్టడానికి వీలు లేదని సంబంధిత అధికారులకు అదనపు కలెక్టర్ సూచించారు. సమావేశంలో జిల్లా మైనారిటీ అధికారి అఫ్జలుద్దీన్, డీసీజీవో శుభ లక్ష్మి, డిసిఒలు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మీ కష్టానికి తగిన ప్రతిఫలం లభిస్తుంది





**మహబూబ్ నగర్ సెప్టెంబర్ 11 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** మీ కష్టానికి తగిన ప్రతిఫలం లభిస్తుంది అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని శిల్పారామం లో మహబూబ్ నగర్ కార్పొరేషన్ లో పనిచేస్తున్న 400 మంది పారిశుధ్య కార్మికులకు పిపిఈ కిట్లు మరియు యూనిఫాం లను జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీరంతా కష్టపడి పనిచేస్తున్నందుకే మహబూబ్ నగర్ కార్పొరేషన్ పరిశుభ్రంగా ఉందన్నారు. గతంలో మహబూబ్ నగర్ మున్సిపాలిటీ గా ఉండేదని, ఇప్పుడు కార్పొరేషన్ గా అభివృద్ధి చెందిందని మనందరిపైన బాధ్యత మరింత పెరిగిందన్నారు. మీ సమస్యలను పరిష్కరిస్తామని, మీ అందరికి కూడా ఆరోగ్య భీమా గురించి అధికారులతో మాట్లాడి వెంటనే తగు చర్యలు తీసుకుంటామన్నారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి మాట్లాడుతూ మీరు పట్టణంలోని ప్రతి కాలనీలను శుభ్రం చేయడం వల్లనే మహబూబ్ నగర్ నగరం అంతాకూడా పరిశుభ్రంగా ఉందన్నారు. మహబూబ్ నగర్ ప్రజల ఆరోగ్యం కాపాడడం లో పారిశుధ్య కార్మికుల కీలక పాత్ర అని అన్నారు. చెత్త, నీరు నిలువ ఉండడం వలన దోమల ద్వారా డెంగ్యూ, జ్వరాలు ప్రబలుతాయని అన్నారు. పారిశుధ్య కార్మికులు నగరం ను పరిశుభ్రంగా ఉంచడం లో, ప్రజల ఆరోగ్య రక్షణ లో గొప్ప పాత్ర అని కొనియాడారు. కార్పొరేషన్ గా మారిన నగరం ను పచ్చదనం, పరిశుభ్రత లో మొదటి గా ఉండేలా అందరం కలిసికట్టుగా కృషి చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ స్పెషల్ ఆఫీసర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, కార్పొరేషన్ కమిషనర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి మరియు మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రీ ప్రైమరీ టీచర్, ఆయా పోస్టుల దరఖాస్తులకు ఆహ్వానం

**మహమ్మదాబాద్ సెప్టెంబర్ 11( ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రైవేటుకు ధీటుగా ప్రభుత్వ పాఠశాల వ్యవస్థను బలోపేతం చేసే దిశగా అడుగులు ముందుకు వేస్తోంది. ఇన్నాళ్లు చిన్నపిల్లలకు సుమారు 5 సంవత్సరాలు నిండితేనే ప్రభుత్వ పాఠశాలలో ప్రవేశానికి అర్హతగా ఉండేది. 4 సంవత్సరాల లోపు పిల్లలు అంగన్వాడీలకే పరిమితం అయ్యేవారు. ఆ లోటును తీర్చడానికి ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది రాష్ట్రవ్యాప్తంగా ఎంపిక చేయబడిన కొన్ని పాఠశాలలో ప్రీ ప్రైమరీ పాఠశాలలను ప్రారంభిస్తుంది. అందులో భాగంగా మహబూబ్ నగర్ జిల్లా మహమ్మదాబాద్ మండలంలోని గాదిర్యాల్, సంగాయపల్లి గ్రామ పాఠశాలలను ఎంపిక చేయడం జరిగింది. ఈ ప్రీ ప్రైమరీ పాఠశాలలో పనిచేయుటకు అవుట్ సోర్సింగ్ విధానంలో పనిచేయుటకు 18 సంవత్సరాల నుండి 44 సంవత్సరాల వయసుతో ఇంటర్మీడియట్ అర్హత 8000 వేల వేతనం తో ఒక ప్రీ ప్రైమరీ టీచర్, ఏడవ తరగతి అర్హత 6000 వేతనం తో ఒక ఆయాను నియమించుకునే అవకాశం కల్పించింది. కావున పైన పేర్కొన్న విషయానుసారం ఎంపికకు సంబంధించిన నోటిఫికేషన్ విడుదల చేయడమైనది. ఆసక్తి గల అభ్యర్థులందరూ వారి దరఖాస్తులను ఆయా గ్రామ పాఠశాల ప్రధానోపాధ్యాయులకు తేదీ 15.9.2025 రోజు సాయంత్రం నాలుగు గంటల లోపు సమర్పించాల్సి ఉంటుంది. అని మండల విద్యాధికారి రాజు నాయక్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అన్ని దరఖాస్తులను పరిశీలించిన అనంతరం మండల స్థాయిలో ఎంపిక జరుగుతుంది. కావున ఆసక్తి అర్హత కలిగిన అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు. దరఖాస్తు నమూనా పాఠశాల దగ్గర మరియు గ్రామ పంచాయతీ దగ్గర లభిస్తుంది. ఈ నియామకము పూర్తిగా మహిళలకు మాత్రమే మరియు తాత్కాలికం. పాఠశాల విద్యాశాఖ జారీ చేసిన మార్గదర్శకాలు వర్తించును

## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో గ్రౌండింగ్ చేయించే ప్రక్రియను వేగవంతం చేయాలి

-మొదటిపేజీ తరువాయి

సంబంధించి ఇంకా నిర్మాణాలు మొదలు పెట్టని లబ్ధిదారులతో గ్రౌండింగ్ చేయించే ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా మున్సిపాలిటీలలో చాలా నెమ్మదిగా గ్రౌండింగ్ సాగుతోందని వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. వార్డ్ ఆఫీసర్లతో లబ్ధిదారులందరినీ పిలిపించి గ్రౌండ్ చేసుకునే విధంగా వారికి అవగాహన కల్పించాలన్నారు. అదేవిధంగా ఎంపీడీవోలు ఏపీఎంలతో సమన్వయం చేసుకొని లబ్ధిదారులకు స్వయం సహాయక బృందాల ద్వారా రుణాలు ఇప్పించే సౌకర్యం ఏర్పాటు చేయాలని సూచించారు. ఇక వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా మున్సిపాలిటీలు, గ్రామాల్లో ఫ్రైడే ఫ్రైడే కార్యక్రమాలు చురుగ్గా నిర్వహించాలని ఆదేశించారు. ఇటీవల డెంగ్యూ కేసులు నమోదైన ప్రాంతాల్లో పరిసరాల పరిశుభ్రతపై దృష్టి సారించాలన్నారు. ప్రజలకు పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కల్పించి తెలియజేయాలన్నారు. అన్ని మున్సిపాలిటీలో గ్రామాల్లో తాగునీటి ట్యాంకులు వారానికి ఒకసారి లేదా పది రోజులకు ఒకసారి శుభ్రపరిచే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ట్యాంకులకు సంబంధించి క్లీనింగ్ రిజిస్టర్ మైంటైన్ చేయాలని ఆదేశించారు. అదేవిధంగా, ఎంపీడీవోలు అందరూ తమ పరిధిలోని సంక్షేమ గురుకుల విద్యాసంస్థలను ఆకస్మికంగా తనిఖీలు చేయాలని, అక్కడ ఏమైనా సమస్యలు ఉంటే వాటిని దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఆయా విద్యా సంస్థల్లో నీరు నిల్వ ఉండే ఆస్కారం లేకుండా, అదేవిధంగా పిచ్చి గడ్డిని తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో డిఆర్డిఓ ఉమాదేవి, హౌసింగ్ డిఈ విఠోబా, డి డబ్ల్యు ఓ సుధారాణి, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పిడుగు పడి మరణించిన వారి కుటుంబాలను ఆదుకోవాలి

**డాక్టర్ ప్రేమ్ కుమార్**

**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి)సెప్టెంబర్ 11:** అయిజ మండలం బూంపురం గ్రామంలో పిడుగు పడి మరణించిన కుటుంబాలను ఆదుకోవాలని సామాజిక విప్లవకారుడు డాక్టర్ ప్రేమ్ కుమార్ అడిషనల్ కలెక్టర్ ను కలిసి వినతి పత్రం సమర్పించారు.పత్తి చేనులో పనిచేస్తు పిడుగు పడి మరణించిన వారి కుటుంబాలను



ప్రభుత్వం ఆదుకోవాలని తక్షణ సహాయం అందించాలని ప్రభుత్వాను కోరారు అతి పేదరికం అనుభవిస్తూ కూలీ చేసుకొని జీవిస్తున్న వారి జీవితాల్లో చీకటి అలుముకుంది అని వారిని ఆదుకోవడం ప్రభుత్వం తక్షణమే స్పందించవలసింది గా ప్రభుత్వాను కోరారు ఈ విషయం పై అడిషనల్ కలెక్టర్ తప్పకుండా బాధిత కుటుంబాలకు సహాయం చేస్తామని హామీ ఇచ్చినట్లు ను కలిసి డాక్టర్ ప్రేమ్ కుమార్ తెలిపారు కలెక్టర్ అత్యవసర నిధి కింద వారిని ఆదుకోవాలి అని కోరారు.

## పశువుల దొంగలను అరెస్టు చేసిన నవాబ్‌పేట్ పోలీస్‌లు

### రూ.14.50 లక్షల విలువైన ఆస్తి స్వాధీనం




**మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) సెప్టెంబర్ 11.** మహబూబ్‌నగర్ జిల్లా నవాబ్‌పేట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో పశువుల దొంగతనాలపై పోలీస్ లు కఠిన చర్యలు తీసుకుంటూ నలుగురు నిందితులను పట్టుకున్నారు.

**కేసు యొక్క వివరాలు.**

తేది 02.09.2025 ఉదయం 9.20 గంటలకు మరికల్ గ్రామ శివారులో పశువులు దొంగతనం జరిగిందని ఫిర్యాదు చేయగా అంబటి రాములు మరికల్ గ్రామం చౌడపూర్ మండలం తన పొలంలో పశువులను దొంగతనం చేయబడ్డారని తెలిపాడు.

కేసు నమోదు చేసి విచారణ చేపట్టిన పోలీసులు

తేది 11.09.2025 ఉదయం 7.00 గంటల సమయంలో నవాబ్‌పేట్ పోలీసులు కన్మన్ కల్వ గ్రామ శివారులో పెట్రోలింగ్ చేస్తుండగా అనుమానాస్పదంగా తిరుగుతున్న నలుగురు వ్యక్తులను బొలెరో వాహనంలో అదుపులోకి తీసుకున్నారు. విచారణలో వారు పశువుల దొంగతనాలను చేసినట్లు ఒప్పుకున్నారు.

స్వాధీనం చేసిన ఆస్తి:

పశువులు. 9

దూడలు. 6

నిందితులు.

%ూా%1: కుమ్మరి అశోక్ కుమార్ జూలపల్లి మహబూబ్‌నగర్ జిల్లా

%ూా%2: సర్దన్ అఖిల్ బొమ్మకల్ కరీంనగర్ జిల్లా

%ూా%3: తాటిపల్లి సాయి కుమార్ ముకుందపురం నల్గొండ జిల్లా

%ూా%4: బుర్క సాయి, జనగాం, వరంగల్ జిల్లా

మొత్తం విలువ: రూ. 14,50,000/

ఈ ఆపరేషన్‌లో %ూ×% ఎం.విక్రం, %ూూ×% ఎస్.జానర్ధన్, %ఎజ% 1463 జి.వెంకట్రాములు, %ఎజ% 1554 సురేష్ బాబు, %ూజ% 2268 భాస్కర్, %ఎ+% 429 శెట్టి నాయిక్ పెట్రోలింగ్ చేస్తూ పట్టుకున్నారు ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ డి. జానకి ముఖ్యఅతిథిగా హాజరై ఆమె మాట్లాడుత నవాబ్‌పేట్ పోలీస్ బృందాన్ని అభినందించి క్యాష్ రివార్డ్ ఇచ్చారు. అలాగే మండల ప్రజలకు ఒక ముఖ్యమైన సందేశం ఇచ్చారు.సీసీ కెమెరాలు వలన ఎన్నో లాభాలు ఉన్నాయి. అవి ఉండడం వల్లే ఇలాంటి దొంగతనాలను గుర్తించడం అరికట్టడం సులభమవుతుంది. కాబట్టి ప్రతి ఒక్కరూ తమ ప్రధాన కూడళ్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఈ కార్యక్రమంలో డి.ఎస్.పి వెంకటేశ్వర్లు.సీఐ గాంధీ నాయక్. స్థానిక ఎస్సై విక్రమ్ వారి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## జిల్లాలో భారీ వర్షాల కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

-మొదటిపేజీ తరువాయి

సమాచారం ఇవ్వాలి. వరద ముప్పు ఉన్న గ్రామాలు పాత మట్టి ఇళు ఉన్న ప్రాంతాలను పోలీసులు రెవెన్యూ, ఇరిగేషన్ శాఖలతో కలిసి పర్యవేక్షణ చేయాలని అన్నారు. రహదారులు తెగిపోయిన నీరు ఉధృతంగా ప్రవహిస్తున్న ప్రాంతాలకు ప్రజలు వెళ్లవద్దు. పోలీస్ లు ప్రజలకు రైతులకు తగిన సూచనలు ఇవ్వాలి అన్నారు.ట్రాఫిక్ ఇబ్బంది కలగకుండా చూడాలన్నారు తల్లిదండ్రులు పిల్లలను చెరువులు వాగులు వంకలు వద్దకు వెళ్లనివ్వకూడదు. ఎవరైనా ఇబ్బందులు ఎదుర్కొంటే వెంటనే డయల్ 100 లేదా పోలీస్ కంట్రోల్ రూమ్ నంబర్ 8712659360 కు సమాచారం ఇవ్వాలని తెలిపారు. 24 గంటలు పోలీసులు అప్రమత్తంగా ఉంటూ సహాయక చర్యలు తీసుకోవాలని తెలిపారు.జిల్లా ప్రజల భద్రత కోసం అందరూ సహకరించాలని అన్నారు.

## ఉల్లాస్ - నవ్ భారత్ సాక్షరతా కార్యక్రమం




**చిన్నంబావి, మండలం సెప్టెంబర్ 11 (ప్రజాజ్యోతి):** చిన్నంబావి మండల పరిధిలోని జడ్.పి.హెచ్.ఎస్ దగడలో "ఉల్లాస్ - నవ భారత్ సాక్షరత కార్యక్రమం" పై అవగాహన సమావేశం జరిగింది. ప్రతి గ్రామపంచాయతీ నుండి ఒక ఉపాధ్యాయుడు, ఒక వివోఏ లు పాల్గొనేలా ఈ సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల విద్యా అధికారి పి.ఆర్. రాజేందర్ రావు అధ్యక్షత వహించారు. ఆయన మాట్లాడుతూ %-% "ఉల్లాస్ కార్యక్రమం సమాజంలో జీవితాంతం నేర్చుకునే వాతావరణాన్ని ఏర్పరచడమే ప్రధాన లక్ష్యం. 15 సంవత్సరాలు పైబడిన మరియు అధికారిక విద్యను కోల్పోయిన నిరక్షరాసుల కోసం బలమైన అభ్యాస పర్యావరణాన్ని సృష్టించడం ద్వారా వారిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దడం ఉల్లాస్ యొక్క ఉద్దేశ్యం" అని అన్నారు. ఈ సమావేశంలో రిసోర్స్ పర్సన్స్‌గా అనుకలి శివరాముడు, కే. శివశంకర్, సెర్ప్ కమ్యూనిటీ కోఆర్డినేటర్ శ్యామల, మాధవ స్వామి తదితరులు పాల్గొని కార్యక్రమం ప్రాముఖ్యతపై సూచనలు ఇచ్చారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వేగంగా పూర్తి చేయాలి:జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్

-మొదటిపేజీ తరువాయి

వాటిని వెంటనే పరిష్కరించాలని ఆయన సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో జిల్లా రాష్ట్రస్థాయిలో గత వారం 20వ స్థానంలో ఉండగా, ఇప్పుడు 15వ,స్థానానికి ఎదిగిన విశేష పురోగతిని కలెక్టర్ గుర్తించారు.కృషి చేసిన అధికారులను అభినందిస్తూ,భవిష్యత్తులో సమన్వయంతో పనులు పూర్తి చేయాలని ఆదేశించారు.గద్వాల మున్సిపాలిటీలో కొత్తగా 141 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసినట్లు తెలిపారు.జిల్లాలో ఇందిరమ్మ ఇండ్లు మార్క్‌అవుట్ నుంచి ప్రతి దశలో పనిని వేగవంతంగా,నాణ్యతగా పూర్తి చేయాలని ఆదేశించారు.స్వయం సహాయక సంఘాలా 901 మందికి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం లబ్ధిదారులకు మంత్రివర్యుల అందించిన తొమ్మిది కోట్లు పదకొండు లక్షల పది వేల రూపాయల రుణాల చెక్కును మహిళా సంఘాల సభ్యుల బ్యాంకు ఖాతాల్లో వెంటనే జమ చేయాలని సూచించారు. బ్యాంక్ రుణ ప్రక్రియను లీడ్ బ్యాంక్ మేనేజర్ పర్యవేక్షించి త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. మండలాల వారీగా బ్యాంక్ రుణాలు లబ్ధిదారుల అకౌంట్‌లలో జమ అయిన తేదీ,వాటి పూర్తి వివరాలు అందించాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల్లో స్వయం సహాయక సంఘాలలో లేని వారిని గుర్తించి,వారిని సంఘంలో వెంటనే చేర్పించి ఇళ్ల నిర్మాణ అవసరాలకు సంబంధించిన రుణాలను అందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేద కుటుంబాలకు సొంత ఇల్లు కల్పించడం ప్రధాన లక్ష్యంగా,ప్రతి దశను వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. ఈ సమావేశం లో అదనపు కలెక్టర్లు లక్ష్మి నారాయణ,నర్సింగ రావు,డిపిఓ నాగేంద్రం, హౌసింగ్ పీ.డి శ్రీనివాస్ రావు,మున్సిపల్ కమిషనర్లు,ఎంపీడీఓలు,ఏపీఎంలు, తదితరులు పాల్గొన్నారు.

# రైతుల గోస పట్టించుకోని రాష్ట్ర ప్రభుత్వం

### రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎల్ దేశ నాయక్



**నాగర్ కర్నూల్ సెప్టెంబర్ 11 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతులు యూరియా కోసం గోస పడుతున్న పట్టించకపోవడం సోషనీయామని రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎల్ దేశ నాయక్ ఆరోపించారు. అచ్చంపేట మండల రైతులందరికీ సాకాలంలో యూరియాని అందించాలని తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో గురువారం ఎమ్మార్వో ఆఫీస్ ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించి వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఎమ్మార్వో సైదులుకి అందించడం జరిగిందన్నారు. ఈ ధర్నాకి రాములు అధ్యక్ష వహించగా ఈ కార్యక్రమానికి రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎల్ దేశ నాయక్ ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... యూరియాని అందించడంలో వ్యవసాయ అధికారులు ప్రభుత్వాధికారులు పూర్తిగా విఫలం చెందారని వారు ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వ అధికారులు రైతుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదని వారు విమర్శించారు అచ్చంపేట నియోజకవర్గానికి 200 టన్నులు యూరి అవసరమైతే 40 టన్నులు మాత్రమే వచ్చిందని వారు అన్నారు నాలుగు ఎకరాలు ఉన్న రైతుకి ఒక బస్తా ఇవ్వడం వల్ల సరిపోలేక రైతు వ్యవసాయ కార్యాలయం దగ్గర వేచి ఉండి చెప్పులు లైన్లు పెట్టి నీళ్లు లేక తిండి లేక కళ్ళు తిరిగి పడిపోతున్నారని వారు అన్నారు కానీ అధికారులు పట్టించుకోకపోవడం చాలా దుర్మార్గమైన చర్య అని వారు ఆరోపించారు. ఇప్పటికైనా రైతులకి కావలసిన ఎరువులు యూరియా అందుబాటులో ఉంచి రైతులకు న్యాయం చేయాలని కోరారు. రైతులకు అన్యాయం చేస్తే రైతు సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు రైతులను కలుపుకొని నిర్వహిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు రాములు ఆంజనేయులు బాల్య రేద్య విజయ్ తిరుపతి రాజు సిపిఎం నాయకులు సైదులు మల్లేశు శివకుమార్ మద్దతు తెలిపారు


# ఎమ్మెల్యే పేరుతో సైబర్ నేరగాళ్లు ఫేక్ ఐడి!

**మెసేజ్ లు పంపి డబ్బులు అడుగుతున్న సైబర్ నేరగాళ్లు**

**ఫేక్ మెసేజ్ లు వస్తే సంబంధిత పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయండి**

**వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి**

**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 11 (ప్రజా జ్యోతి):** ఈ డిజిటల్ ప్రపంచంలో రోజురోజుకు టెక్నాలజీ పెరుగుతున్న తరుణంలో సైబర్ నేరగాళ్లు సైతం అదే అదనుగా చేసుకొని ఆర్థిక మోసాలకు తెగబడుతున్నారు. పోలీసులు ఎన్ని చర్యలు తీసుకున్నా.. సైబర్ నేరగాళ్ల మోసాలకు కళ్లెం వేయలేకపోతున్నారు. సామాన్యుల నుంచి ప్రముఖుల దాకా.. అందరి పేర్లను వాడుకుని అందినకాడికి దోచుకునేందుకు రకరకాల మార్గాలు అనుసరిస్తున్నారు. చివరికి.. తాజాగా వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి పేరుతో సైబర్ నేరగాళ్లు ఒక ఫేక్ ఇన్ స్టా ఐడి క్రియేట్ చేశారు. ఫేక్ ఇంస్టా ఐడి నుంచి పలువురికి మెసేజ్ లు పంపి అర్జంట్ గా డబ్బులు అవసరం ఉందని అడుగుతున్నారు. ఈ విషయాన్ని గమనించిన పలువురు వెంటనే ఎమ్మెల్యే మేఘా రెడ్డి తోపాటు, కార్యాలయ సిబ్బంది దృష్టికి తీసుకోచ్చారు. వెంటనే అప్రమత్తమైన ఎమ్మెల్యే ఈ విషయంపై కార్యాలయ సిబ్బందికి సమాచారం ఇచ్చి ఒక ప్రకటన కూడా విడుదల చేయించారు. గుర్తుతెలియని సైబర్ మోసగాళ్ళు ఫేక్ ఐడి క్రియేట్ చేసి డబ్బులు అడుగుతున్నారని ఎవరు కూడా తొందరపడి




డబ్బులు పంపి మోసపోవద్దని ప్రజలకు ఎమ్మెల్యే సూచించారు. ఎవరికైనా ఇలాంటి మెసేజ్ లు వస్తే వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని తెలిపారు.

# వరద నష్టంపై అధికారులతో కలెక్టర్ సమీక్ష

నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి సెప్టెంబర్11:నిరంతరం కురుస్తున్న వర్షాలకు జిల్లాలో రోడ్లు, భవనాలు,కల్వర్టు స్కూల్ భవనలు,వసతి గృహాలు,త్రాగునీటి సరఫరా పైప్ లైన్లకు ఏమైనా నష్టం కలిగితే తాత్కాలిక మరమతులకు సంబందించిన ప్రతిపాదనలు సిద్ధం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు.వరద నష్టం పై జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ గురువారం సాయంత్రం తన ఛాంబర్ లో ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్, మున్సిపల్, నీటిపారుదల శాఖ అధికారులతో ఎఫ్ డీ ఆర్( ఫ్లడ్ డ్యామేజ్ రిపేర్) పై సమీక్ష జరిపారు.జిల్లాలో ఇటీవల కురిసిన వర్షాలకు తెగిన కుంటలు, చెరువులు, రోడ్ల మరమ్మతులకు సంబంధించి శాఖల వారీగా ఆయా మండలాల ఈఈ, డీ ఈ లు, ఏఈ లు తయారుచేసిన ప్రతిపాదనలు, నివేదికలు, అవసరమైన నిధులకు సంబంధించిన వివరాలను ఆయా అధికారులను అడిగి ఆమె తెలుసుకున్నారు.ప్రభుత్వం నుంచి వచ్చే ఆదేశాల ప్రకారం అధికారులు తగిన చర్యలు చేపట్టాల్సి ఉంటుందని ఆమె



తెలిపారు.సమీక్షలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను, పి ఆర్ ఈ ఈ హిర్యా నాయక్, ఆర్ అండ్ బి ఈ ఈ వెంకట రమణ,నీటిపారుదల శాఖ ఈ.ఈ బ్రహ్మానందరెడ్డి, మున్సిపల్ ఏఈ మహేష్, డి ఈ,ఏ ఈ లు పాల్గొన్నారు.

# రెవిన్యూ సదస్సు పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం త్వరగా పూర్తి చేయాలి

**– జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 11 (ప్రజా జ్యోతి):** భూ భారతి రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో కలెక్టర్, అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యా నాయక్ తో కలిసి తహసీల్దార్ లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూ భారతి రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఇవే కాకుండా భూ భారతి సాధారణ దరఖాస్తు లపై కూడా దృష్టి సారించాలన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు అక్టోబర్ 12, 2020 నుండి నవంబర్ 10, 2020 వరకు వచ్చిన సాదా బైనామాలను మాత్రమే నిబంధనల ప్రకారం రెగ్యులరైజ్ చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ విషయంలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా భూభారతి నిబంధనలను అమలు చేయాలని సూచించారు. తహసీల్దార్




కార్యాలయాల్లో రిజిస్ట్రేషన్ లు ఆలస్యం అవుతున్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయని, అధికారులు బాధ్యతగా వ్యవహరించి సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. ఎవరైనా అవకతవకలకు పాల్పడితే చర్యలు తప్పవన్నారు. సమావేశంలో ఆర్డీవో సుబ్రహ్మణ్యం, సూపరిడెంట్లు సునీత, మదన్ తహసిల్దార్లు, ఇతర రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అటవీ భూములను సంరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది

**జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్**



**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి సెప్టెంబర్11:** అటవీ భూములను సంరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు.గురువారం కలెక్టర్ చాంబర్లో అటవీ శాఖ పై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లాలో అటవీ భూములు లింగంపల్లి చిన్న జట్రం బోయిన్పల్లి కోటకొండ అమ్మిరెడ్డిపల్లి తిరుమలపూర్ అభంగాపూర్ ఎక్లాస్పూర్ బెహరం కొండ , ధన్వాడ మండలంలోని కొండాపూర్ కిష్టాపూర్ గుట్టూరు , మద్దూరు పల్లెర్ల తదితర గ్రామాలలో అటవి భూమి ఉందని తెలిపారు. పి ఓ బి భూభారతి క్రింద కొన్ని టాలీ కావడం లేదని అధికారులు తెలిపారు. అస్సైన్మెంట్ ల్యాండ్, ఫారెస్ట్ ల్యాండ్ వెరిఫై చేయాలి తహసీల్దార్ లు సర్వే నెంబర్ ద్వారా రికార్డ్స్ వెరిఫై చేయాలని వారం రోజుల పూర్తి చేయాలని ఆదేశించినారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎస్ శ్రీను ఫారెస్ట్ అధికారి ప్రసాద్ రెడ్డి,ఏడి సర్వేయర్ అర్డిఓ రామచందర్ నారాయణపేట తాసిల్దార్ అమరేందర్ ధన్వాడ తహసీల్దార్ సింధుజ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మొకురాల స్వర్ణలతకు డాక్టరేట్

**నాగర్ కర్నూల్ (టౌన్) : 11 సెప్టెంబర్ ప్రజా జ్యోతి** నాగర్కర్నూల్ జిల్లా పెద్దకొత్తపల్లి మండలం చంద్రకల్ గ్రామానికి చెందిన మొకురాల రామేశ్వర శర్మ, సరోజ దంపతుల చిన్న కుమార్తె స్వర్ణలత డాక్టరేట్ అందుకున్నారు.



ప్రస్తుతం హైదరాబాద్ లోని ప్రైవేట్ డిగ్రీ కాలేజీలో అధ్యాపకురాలిగా స్వర్ణలత పనిచేస్తున్నారు.ఉమ్మడి పాలమూరు జిల్లా పెద్దేరుకు చెందిన ప్రముఖ కథా రచయిత వల్లపురెడ్డి బుచ్చారెడ్డి సాహిత్యంపై చేసిన పరిశోధనకు గానూ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ఆమెకు డాక్టరేట్ ప్రదానం చేసింది. ప్రొఫెసర్ ఎన్. రజినీ పర్యవేక్షణలో వల్లపురెడ్డి బుచ్చారెడ్డి జీవితం,సాహిత్యం' అనే అంశంపై స్వర్ణలత పరిశోధన జరిపారు.త్వరలో జరగనున్న స్నాతకోత్సవంలో గవర్నర్ ద్వారా స్వర్ణలత డాక్టరేట్ పట్టా అందుకోనున్నారు.

# ముగిసిన వ్యాయామ ఉపాధ్యాయుల స్కూల్ కాంప్లెక్స్ సమావేశం

**నాగర్ కర్నూల్ (టౌన్) : సెప్టెంబర్ 11 ప్రజా జ్యోతి** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో గురువారం నాగర్ కర్నూల్,కొల్లాపూర్ నియోజక వర్గాల వ్యాయామ విద్య ఉపాధ్యాయులకు స్కూల్ కాంప్లెక్స్ సమావేశం నిర్వహించిన కార్యక్రమాన్ని ముఖ్యఅతిథిగా పాల్గొన్న మండల విద్యాధికారి భాస్కర్ రెడ్డి ప్రారంభించారు.అనంతరం వారు మాట్లాడుతూ మొట్టమొదటిసారిగా వ్యాయామ విద్య ఉపాధ్యాయులకు స్కూల్ కాంప్లెక్స్ మీటింగ్ నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని ఈ అవకాశాన్ని వ్యాయామ విద్య ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకొని క్రీడల నిర్వహణ యొక్క లోటుపాట్లు క్రీడాకారులకు ఏ విధంగా సేవలు అందించాలనే అంశాల పైచర్చ జరగాలన్నారు. అనంతరం రిసోర్స్ పర్సన్ నిరంజన్ యాదవ్, సామరమేష్ లు భాస్కర్ రెడ్డిని శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా సామ రమేష్ మాట్లాడుతూ రాష్ట్ర చరిత్రలోనే మొదటిసారిగా వ్యాయామ విద్య ఉపాధ్యాయులకు స్కూల్ కాంప్లెక్స్ సమావేశం నిర్వహించడం సంతోషంగా ఉందని,క్రీడలకు అత్యంత ప్రాముఖ్యత ఇచ్చి వ్యాయామ విద్య ఉపాధ్యాయులకు స్కూల్ కాంప్లెక్స్ సమావేశం నిర్వహించడం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రికి స్కూల్ కాంప్లెక్స్ ఆధ్వర్యంలో వ్యాయామ విద్య ఉపాధ్యాయులు అందరూ కరతాల ధ్వనులతో ధన్యవాదాలు తెలిపారు.
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వతహా క్రీడాకారుడు కాబట్టి, క్రీడల పట్ల అవగాహన ఉన్నటువంటి ముఖ్యమంత్రి




క్రీడలను అభివృద్ధి చేయాలని, తెలంగాణ రాష్ట్ర క్రీడాకారులను ఒలంపిక్స్ లో మన రాష్ట్రం నుండి పాల్గొనే విధంగా ఉత్తమ క్రీడాకారులను తయారు చేయడానికి, స్పోర్ట్స్ పాలసీని ప్రకటించారని అందులో భాగంగానే రాష్ట్రంలో మొదటిసారిగా వ్యాయామ విద్య ఉపాధ్యాయులకు స్కూల్ కాంప్లెక్స్ మీటింగ్ ఏర్పాటు చేయడం, వీటి ద్వారా క్రీడల్లో క్రీడా నియమాలలోనీ,మార్పులు,క్రీడల్లో వచ్చే కొత్త మెలకువలను,చర్చించి క్రీడాకారులకు మెరుగైన శిక్షణ ఇవ్వడానికి,దోహదపడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో వ్యాయామ విద్య ఉపాధ్యాయులు వెంకటయ్య,కుమార్,పిడికిల్ల శేఖర్ బాబు,రాజన్ గౌడ్,జయప్రసాద్,ప్రతాప్ సింగ్,రామన్ గౌడ్, అరుణ,అలివేల,సరోజ,శశికళ,రమాదేవి,జెట్టి లక్ష్మి,సరిత,గణేశ్వరి,తదితరులు పాల్గొన్నారు.

## ముగ్గురు ఏఎస్ఐ లకు ఎస్ఐలుగా పదోన్నతి -జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్




**నాగర్ కర్నూల్ (టౌన్) : సెప్టెంబర్ 11 ప్రజా జ్యోతి** నాగర్ కర్నూలు జిల్లా లో పనిచేస్తున్న ముగ్గురు ఏఎస్ఐ లకు ఎస్ఐ లుగా పదోన్నతి వచ్చిందని జిల్లా ఎస్పీ తెలిపారు.పదోన్నతులు ఒందిన వారికి ఎస్పీ స్టార్లను పెట్టి ప్రశంసించారు. ఎస్.బి లో పనిచేస్తున్నటువంటి సిహెచ్ సుధీర్ కుమార్ కు ఎస్ఐ ప్రమోషన్ తో పాటు గద్వాలకు బదలి చేయడం జరిగింది,చారకొండ పోలీస్ స్టేషన్లో పనిచేస్తు సి.అంజయ్య కు ప్రమోషన్ తో పాటు మహబూబ్నగర్ కు బదలి చేయడం జరిగింది. పోలీస్ కంట్రోల్ రూమ్ లో పనిచేస్తున్న కే. శ్రీనివాసులు కు ఎస్ఐ ప్రమోషన్ తో పాటు నారాయణపేటకకు బదలి చేయడం జరిగింది. వీరు జిల్లా పోలీస్ వ్యవస్థ కు మంచి పేరు తెచ్చే విధంగా పనిచేశారని జిల్లా ఎస్పీ ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో డి.సి.ఆర్ బి.డి ఎస్ పి సత్యనారాయణ,ఎస్బి సిఐ కనకయ్యతో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.జ

# ప్రోత్సాహమే మనోధైర్యానికి మూలాధారం

సెప్టెంబర్ 12న జాతీయ ప్రోత్సాహక దినోత్సవం జరుపుకో వడం వెనుక ఒక లోతైన మానవీయ భావజాలం దాగి ఉంది. మనిషి జీవనంలో విజయాలు, పరాజయాలు, ఆనందం, దుఃఖం, ఆశలు, నిరాశలు పరంపరగా ఎదురవుతుంటాయి. కానీ ఈ విభిన్న అనుభవాల మధ్య నిలబెట్టేది మనోధైర్యం. ఆ మనోధైర్యాన్ని నిలబెట్టే శక్తి ప్రోత్సాహమే. ఒక మనిషి మాట మరొక మనిషికి ప్రాణాధార మవుతుందని చెప్పడానికి ఇది అత్యుత్తమ ఉదాహరణ. జాతీయ ప్రోత్సాహక దినోత్సవం మొదట అమెరికాలో 2007లో ఆవిర్భవించింది. "ప్రతి మనిషి సామర్థ్యం అపారమైందే కాని దాన్ని వెలికితీయడానికి ప్రేరణ కావాలి" అన్న ఆలోచనతో ఈ రోజు ఏర్పాటైంది. ఆలోచన ఒక దేశానికి పరిమితం కాకుండా ప్రపంచ వ్యాప్తంగా వ్యాపించింది. అప్పటి నుంచి ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 12న ఈ దినాన్ని గుర్తుచేసుకుంటూ సానుకూల ఆలోచనలు పంచుకుంటున్నారు. ప్రోత్సాహం ఎందుకు అవసరమంటే, అది కేవలం ఒక శబ్దం కాదు, ఒక శక్తి. ఒక చిన్నపిల్ల తొలిసారి నడక మొదలు పెట్టినప్పుడు తల్లి చెప్పే "నీకు వస్తుంది" అన్న మాటే బలాన్నిస్తుంది. విద్యార్థి పరీక్షల భారం ఎదుర్కొన్నప్పుడు గురువు చెప్పే "నువ్వు చేయగలవు" అన్న మాటే ధైర్యాన్నిస్తుంది. క్రీడాకారుడు ఓటమి తర్వాత నిరుత్సాహానికి లోనైనప్పుడు స్నేహితుడు చెప్పే "తర్వాతి సారి నీ విజయం ఖాయం" అన్న మాటే అతనిని తిరిగి లేస్తుంది. ఈ మాటల్లో దాగి ఉన్న ప్రేరణ తోనే మనిషి అసాధ్యాన్ని సాధ్యం చేస్తాడు. సమాజంలో ప్రోత్సాహం ఒక బంధాన్ని పెంచుతుంది. మనం ఇతరులను అభినందించినప్పుడు, ప్రోత్సహించినప్పుడు వారితో ఉన్న బంధం మరింత దృఢమవు తుంది. ఉద్యోగ స్థలంలో సహోద్యోగికి ఒక ప్రశంస, కుటుం బంలో బిడ్డకు ఒక అభినందన, స్నేహితునికి ఒక ధైర్య వాక్యం – ఇవన్నీ కలిసి ఒక సానుకూల వాతావరణాన్ని సృష్టిస్తాయి. పరిశోధనల ప్రకారం ఉద్యోగ ప్రదేశాల్లో ప్రోత్సాహక వాతావ రణం ఉంటే ఉత్పాదకత 30 శాతం పెరుగుతుందని, విద్యార్థు లు 40 శాతం ఎక్కువగా ఆత్మ విశ్వాసంతో ముందుకు వెళ్తార ని నిర్ధారించబడింది. ఇది గణాంకాల రూపంలో ప్రోత్సాహం యొక్క శక్తిని స్పష్టంగా చూపిస్తుంది. ఈ రోజు పాటించాల్సిన విధానం చాలా సులభం. కుటుంబ సభ్యులను ప్రోత్సహిం చాలి, సహోద్యోగులకు ధైర్యం చెప్పాలి, వెనుకబడిన వారికి సానుకూల మద్దతు అందించాలి. ఒక చిన్న సహాయం కూడా ఒక పెద్ద ప్రోత్సాహ మవుతుంది. ఉదాహరణకు, చదువులో ఇబ్బంది పడుతున్న విద్యార్థికి సహాయం చేయడం, బిజీగా ఉన్న స్నేహితుని పనిలో తోడ్పడడం, ఒక వృద్ధునికి ధైర్యం చెప్పడం వంటి చిన్న చర్యలు గొప్ప ఫలితాలు ఇస్తాయి. మన భారతీయ సంస్కృతిలో ప్రోత్సాహం ప్రత్యేక స్థానం కలిగి ఉంది. వేదాల్లో "మంచి మాట వంద యజ్ఞాల కంటే శ్రేష్ఠం" అని చెప్పబడింది. కవి గురజాడ అప్పారావు "దేశమంటే మట్టి కాదు, మనుషుల సమూహం" అన్నప్పుడు కూడా పరస్పర ప్రోత్సాహమే ఒక సమాజాన్ని నిర్మిస్తుందని సూచించారు. తాళ్ళపాక అన్నమయ్య, త్యాగరాజు కీర్తనల్లోనూ భక్తిని ప్రేరేపించే ఉత్సాహ వాక్యాలే ప్రధానంగా కనిపిస్తాయి. ప్రోత్సాహం ఇవ్వడం మన కర్తవ్యం మాత్రమే కాదు, మన సంస్కృతి కూడా. ఈ రోజు మనకు గుర్తుచేస్తున్నది – ప్రోత్సాహం ఒక వ్యక్తి మాత్రమే కాదు, ఒక సమాజాన్నీ మార్చగలదు. ఒక చిన్న వాక్యం, ఒక ఆశాజనకమైన దృష్టి, ఒక మధురమైన అభినందన –ఇవన్నీ కలిసి నిస్సహాయుడిని స్ఫూర్తివంతుడిగా మార్చగలవు. జాతీయ ప్రోత్సాహక దినోత్సవాన్ని కేవలం ఒక రోజుకు పరిమితం చేయకుండా ప్రతీ రోజూ మనం ఆచరించాలి. మన కుటుంబం, మన స్నేహితులు, మన సహచరులు మాత్రమే కాదు, మన పరిచయం లేని వ్యక్తికైనా ఒక చిరునవ్వు, ఒక సానుకూల మాట ఇవ్వగలిగితే అదే నిజమైన ప్రోత్సాహం అవుతుంది. ప్రోత్సాహం ఇస్తే ప్రేరణ కలుగుతుంది, ప్రేరణతో ఆత్మవిశ్వాసం పెరుగుతుంది, ఆత్మవిశ్వాసం విజయానికి దారితీస్తుంది. ఈ శాశ్వత సత్యాన్నే సెప్టెంబర్ 12 జాతీయ ప్రోత్సాహక దినోత్సవం మనకు గుర్తుచేస్తుంది.